

క్రైస్తవ మాసపత్రిక
కృపావాక్యము
www.preachers training school.in
జూలై
2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. దేవుడు మానవునివంటివాడని తలంచుచున్నావా? - పి. చంద్రశేఖర్

2. క్రైస్తవుడు "విడువక" చేయవలసినవి - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 141 - కె. సంధ్యారాణి

4. సంఘమే క్రీస్తు శరీరమై యున్నది - కె.జి. కుమార్



## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/-     సంవత్సరపు చందా : 200/-     జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

క్రైస్తవవాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 జూలై 2025 సంచిక 7

# దేవుడు మానవునివంటివాడని తలంచుచున్నావా?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి నా హృదయ పూర్వక వందనములు తెలియజేయుచున్నాను. ఈ లోకములో అనేకులు దేవుడు మానవునివంటివాడని మనవలె ఆయన బలహీనుడని తలంచుచున్నారు. గనుక "భక్తిహీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు. నా కట్టడలు వివరించుటకు నీకేమి పని? నా నిబంధన నీ నోట వచించెదవేమి? దిద్దుబాటు నీకు అసహ్యము గదా నీవు నా మాటలను నీ వెనుకకు త్రోసివేసెదవు. నీవు దొంగను చూచినప్పుడు వానితో ఏకీభవించెదవు, వ్యభిచారులతో నీవు సాంగత్యము చేసెదవు. కీడు చేయవలెనని నీవు నోరు తెరచుచున్నావు. నీ నాలుక కపటము కల్పించుచున్నది. నీవు కూర్చుండి నీ సహోదరునిమీద కొండెములు చెప్పుచున్నావు. నీ తల్లి కుమారునిమీద అపనిందలు మోపుచున్నావు. ఇట్టి పనులు నీవు చేసినను నేను మౌనినై యుంటిని అందుకు నేను కేవలము నీవంటివాడనని నీవనుకొంటివి అయితే నీ కన్నుల యెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను" (కీ. 50:16-21).

దావీదు రాజు యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగున మనవి చేసెను "కాబట్టి

దేవా యెహోవా, నీవు అత్యంతమైన ఘనత గలవాడవు, నీవంటి దేవుడొకడును లేడు; మేము వినిన దానినంతటినిబట్టి చూడగా నీవు తప్ప దేవుడెవడును లేడు" (2 సమూ. 7:22). మోషేతో యెహోవా ఇట్లనెను "సమస్త భూమిలో నావంటివారెవరును లేరని నీవు తెలిసికొనవలెనని ఈసారి నేను నా తెగుళ్ళన్నియు నీ హృదయము నొచ్చునంతగా నీ సేవకులమీదికిని నీ ప్రజలమీదికిని పంపెదను" అని (నిర్గ. 9:14, ద్వితీ. 33:26, యెష. 46:5,9; యిర్మీయా 10:6-10) ఫరోను గూర్చి చెప్పెను.

## దేవుడు మానవునివంటివాడు కాడు అనుటకు కొన్ని ఋజువులు

1. **ఒక మనిషి ఇంకొక మనిషికి కనబడకుండా దాగుకొనగలడు:-** ప్రియమైన మిత్రులారా సర్వసాధారణముగా నేరస్థులు పోలీసులకు కనబడకుండా రహస్య స్థలములలోదాగి ఉండగలరు. కొంతమంది అప్పులు చేసి అవి తీర్చలేక ఒక రాష్ట్రము నుండి మరొక రాష్ట్రము, ఒక ప్రాంతమును విడిచి వేరొక ప్రాంతము వెళ్ళి అప్పు ఇచ్చినవానికి కనబడకుండా రహస్యముగా దాగుకొనగలరు. దేవునికి కనబడకుండ దాగగల మనుష్యుడు ఈ సృష్టిలో ఎవ్వడును లేడు. "నేను సమీపముననుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడను కానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా- నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైన కలడా? నేను భూమ్యాకాశములయందంట నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు" (యిర్మీ. 23:23-24). "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది" (హెబ్రీ 4:13). కనుక దేవుడు మానవునివంటివాడు కాదు (కీ. 44:21, 90:8) అని గ్రహించాలి.

2. **ఒక మనుష్యుడు ఇంకొక మనుష్యుని మోసము చేయగలడు:-** మోసము మానవుని హృదయములో పుట్టును "హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధి కలది, దాని గ్రహింపగలవాడెవడు?" (యిర్మీ. 17:9-10). సాతాను (సర్పము) హవ్వను మోసము చేసెను (ఆది. 3వ అధ్యాయము, 1 తిమో. 2:13,14). రిబ్కా మరియు ఆమె చిన్న కుమారుడైన యాకోబు ఏకీభవించి ఇస్సాకును మోసగించిరి. అందుకు బదులుగా యాకోబు తన మేనమామ ద్వారా అనేకసార్లు మోసగించబడెను (ఆది. 26:10, 27వ అధ్యాయము). గెహజీ నయమాను

ధనమును ఆశించి ఎలీషా ప్రవక్తను మోసగించెను (2 రాజు. 5:20). అందుకు ప్రతిఫలముగా కుష్ఠువ్యాధిని బహుమానముగా పొందెను. హేరోదు రాజు తూర్పు నుంచి వచ్చిన జ్ఞానులను మోసగించెను (మత్త. 2:7-16). అననీయ, సప్పీరాలు అబద్ధమాడి దేవుని మోసగించిరి (అపో.కా. 5:1-10). వారు చేసిన మోసమునకు ప్రతిఫలముగా మరణమును పొందిరి. మోసము చేయుట సాతానుయొక్క లక్షణము. గలతీయ క్రైస్తవులు భిన్నమైన సువార్త తట్టు తిరిగి మోసగించబడిరి (గల. 1:6, 3:1). నేడు అబద్ధ బోధకులు అనేకమంది తమ అబద్ధ బోధలతో అనేకమంది ప్రజలను మోసగించుచున్నారు. "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గల. 6:7). దేవుడు ఏ మాత్రమును దుష్కార్యము చేయడు సర్వశక్తుడు న్యాయము తప్పడు (యోబు 34:12).

3. <u>మనిషి తాను చేసిన వాగ్దానమును నెరవేర్చుకొనలేకపోవచ్చును</u>:- "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" (కీ. 46:1). ఆయన ఆశ్రయదుర్గముగా నున్నాడు; ఆయన కార్యము సంపూర్ణము ఆయన చర్యలన్నియు న్యాయములు ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు యదార్థవంతుడు (ద్వితీ. 32:4). "యెహోవా వాక్యము యదార్థమైనది ఆయన చేయునదంతయు యదార్థమైనది" (కీ. 33:4). ప్రియమైన మిత్రులారా మనము ఇచ్చిన మాట నిలబెట్టుకొనలేము ప్రామిస్‌ను మిస్ చేస్తాము. కాని మన దేవుడు అట్టివాడు కాదు "ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్టే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలుసకొనవలెను" (2 పేతు. 3:4,9). కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు (2 పేతు. 3:9). కనుక దేవుడు ఎన్నటికి, ఎప్పటికి మనవంటివాడు కాడు. ఆయన మన యెడల దీర్ఘశాంతము చూపకపోయినచో కోట్లాదిమంది ప్రజలు నశించెదరు.

4. <u>మానవుడు లంచము పుచ్చుకొనును</u>:- (God cannot be bribe Man can be bribe) మానవుడు లంచము తీసికొనును దేవుడు లంచము పుచ్చుకొనడు "లంచము దృష్టికి మాణిక్యమువలె నుండును అట్టివాడు ఏమి చేసినను దానిలో యుక్తిగా ప్రవర్తించును" (సామె. 17:8). లంచం అంటే (కార్యార్ధమిచ్చు సొమ్ము) ఒక వ్యక్తి చట్ట విరుద్ధముగా తన పనులు జరిపించుకొనుటకు ఇచ్చే డబ్బు. "లంచము తీసికొనకూడదు; లంచము దృష్టిగలవానికి గ్రుడ్డితనము కలుగజేసి, నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును" (నిర్గ. 23:8). లంచము తీసుకొనుట, ఇవ్వడము రెండును నేరము. "న్యాయము జరిగించుటవలన రాజు దేశమునకు క్షేమము కలుగజేయును లంచములు పుచ్చుకొనువాడు దేశమును పాడుచేయును" "లంచము అసహ్యించుకొనువాడు బ్రతుకును" (సామె. 29:4, 15:27, 17:23). "భక్తిహీనుల కుటుంబము నిస్సంతువగును లంచగొండుల గుడారములను అగ్ని కాల్చివేయును" (యోబు 15:34). లంచములవలన దేశము నాశనమగును. కనుక మన దేవుడు లంచం పుచ్చుకొనడు ఎందుకనగా ఆయన మనవంటివాడు కాదు. దేవుడిచ్చు కృప మరియు రక్షణ లంచం ద్వారా సంపాదించుకొనలేము (అపో.కా. 8:17-22).

5. <u>మానవుడు పాపమును ప్రేమించి పాపిని ద్వేషించును</u>:- దేవుడు పాపము చేసినవానిని ప్రేమించి (అతడు లేక ఆమె) చేసిన పాపమును ద్వేషించును. "యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు ఏడును ఆయనకు హేయములు అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును" (సామె. 6:16-19). పై వచనముల ప్రకారము దేవుడు పాపమును ద్వేషించువాడని స్పష్టముగా తెలియుచున్నది (యెష. 59:1-4, యెహె. 18:21-23, 30-32). "దేవుడు నీతిని ప్రేమించి భక్తిహీనతను ద్వేషించుచున్నాడు" (కీ. 45:7).

కనుక ప్రియపాఠకులారా దేవుడు మనవంటివాడు కాదు. ఆయన మహోన్నతుడు మహాఘనుడు పరిశుద్ధుడు. ఆయనతో నిత్యము నీవు జీవింపకోరినచో వెంటనే

తడవుచేయక ఆయన వాక్యమును విని, విశ్వసించి, మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది రక్షణ నొంది దేవుని కుమారుడైన క్రీస్తును పోలి నడుచుకొనుము. డా॥ కె.జి.కుమార్‌గారి ద్వారా ఉచితముగా బైబిల్ తర్ఫీదు పొందుటకు చక్కని సదావకాశము యువతీ యువకులకు కల్పించబడినది. కాకినాడ స్మార్ట్ సిటీ తూరంగి రవీంద్రనగర్‌లో గల పి.టి.స్కూల్ నందు ఆగస్టు 4వ తేదీ 2025 అడ్మిషన్‌లు జరుగుచున్నవి కనుక మీకు తెలిసిన, లేక పరిచయమున్న యువతీ యువకులను ప్రోత్సహించి దేవుని రాజ్యవ్యాప్తిలో పాలిభాగస్థులుకండి. మీకందరికి వందనములు.

***

## క్రైస్తవుడు "విడువక" చేయవలసినవి

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** లూకా 2:37, యిర్మీ. 31:1,3

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో వందనములు. ప్రతి క్రైస్తవుడు తన జీవితములో **విడువ**కుండా చేయవలసిన అనేకములు ఉంటాయి. అలాగునే విడిచిపెట్టవలసినవి కూడా చాలా ఉంటాయి. వాటిలో ముఖ్యముగా **విడువ**కుండా చేయవలసినవాటిని గూర్చి ఆలోచింతుము.

I. **విడువక ప్రార్థన చేయాలి:** 1 థెస్స. 5:16 చూచినట్లయితే క్రైస్తవుడు యెడతెగక ప్రార్థన చేయాలి అంటే **విడువ**కుండా ప్రతి దినము విసుగక నిత్యము ప్రార్థన చెయ్యాలి ఇది క్రైస్తవుని విధి (లూకా 18:1). అన్న దేవాలయములో **విడువక** ప్రార్థన చేసెను. బైబిలు చదవాలి, సువార్త ప్రకటించాలి (లూకా 2:37).

II. **విశ్వాసమును విడువకూడదు:** ప్రక. 2:13, 14:12 ఈ రెండు వచనములు మనము చూచినట్లయితే క్రైస్తవుడు క్రీస్తునందున విశ్వాసము ఎప్పటికి **విడువ**కూడదు. అపొ॥ పౌలు 2 తిమో. 4:7 మంచి పోరాటము పోరాడితిని విశ్వాసమును కాపాడుకొంటిని

అని చెప్పుచున్నాడు. కావున ప్రతి క్రైస్తవుడు మరణమువరకు తన విశ్వాసమును కాపాడుకోవాలి. వెనుతిరుగక ఏలాంటి పరిస్థితులు ఎదురైన విశ్వాసము **విడువక** జీవితాంతము దేవునికి నమ్మకముగా ఉండాలి.

III. **ధైర్యము విడువకూడదు:** 2 దిన. 32:7 దేవుడు అష్షూరు రాజుకైనను అతని సైన్యమునకు అయినను మీరు భయపడవద్దు అతనికి కలిగియున్న సహాయముకంటే ఎక్కువైన సహాయము మనకు కలదు అనగా దేవుడు వారికి సహాయము చేయుటకై యున్నాడు. మీరు కలిగియున్న ధైర్యమును విడిచిపెట్టకూడదు అలాగున మన ప్రభువు చెప్పిన వాక్యమును గమనించినప్పుడు "మీ హృదయమును కలవరపడ నీయకుడి" (యోహా. 14:1) అనగా నీకున్న ధైర్యమును **విడువ**కూడదు.

IV. **దేవుని విధులను ఆజ్ఞలను విడువకూడదు:** యిర్మి. 32:40-41 దేవుడు ఇశ్రాయేలీలు గూర్చి వారి హృదయములో నా యెడల భయభక్తులు పుట్టించెదను. అవి దేవుడు చెప్పుచున్నాడు అనగా దేవుని ఆజ్ఞలను, కట్టడలను, హెచ్చరికలను, వాగ్దానములను, విధులను మనము **విడువ**కూడదు. క్రీస్తుప్రభువువారు యోహా. 14.15, 15:14 ఈ రెండు వచనములలో ఆయన ఆజ్ఞాపించిన వాటిని చేయాలి అవి గైకోవాలని కోరుచున్నాడు. క్రొత్త నిబంధనను **విడువ**కూడదు.

V. **నీతిని విడువకూడదు:** యెష. 51:1 నీతిని అనుసరించుచు నడుచువారులార చెప్పుచున్నాడు. నీతిమంతుడు తన నీతిని **విడువక** ఉండాలి. నీతిని **విడువక** గట్టిగా పట్టుకోవాలి (యోబు 27:6). నీతిగలవాడు తన నీతిని **విడువ**కూడదు (యెహె. 3:20, 33:18). నీతిని జరిగించు ప్రతివాడు ఆయన మూలముగా పుట్టియున్నాడు (1 యోహా. 2:29,3:7). కావున క్రైస్తవుడు తన జీవితాంతము నీతిని **విడువ**కూడదు.

VI. **బోధను విడువకూడదు:** 2 యోహా. 1:8-9 వచనములలో క్రీస్తు బోధను విడిచి ముందుకు సాగువాడు అని వ్రాయబడినది అనగా ప్రభువైన యేసుక్రీస్తు ఇచ్చిన నిబంధనను, బోధను వదలి ముందుకు సాగిపోకూడదు. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ విషయము అందరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను (యూదా 1:3). పౌలు తిమోతిని నిన్ను గూర్చి నీ బోధను గూర్చియు జాగ్రత్తగా ఉండమని ఆజ్ఞాపించాడు (1 తిమో. 4:13). కనుక ప్రతి క్రైస్తవుడు తన జీవితాంతము సత్యమైన బోధను **విడువ**కూడదు (2 తిమో. 2:2).

**VII. సంఘమును విడువకూడదు:** యెష. 51:1-2 కొంతమందిని మనము గమనించినప్పుడు వారు సంఘములు మారుతూ ఉంటారు. అటు ఇటు తిరుగుచూ ఉంటారు. అట్టివారు స్థిరమైన పునాది, వాక్యము, విశ్వాసము అనువాటిని విడిచి తిరుగుచున్నారు. ఇలాంటివారు విశ్వాసము అనే ఓడ బద్దలైపోయినవారు (1 తిమో. 1:19). యెషయా గ్రంధములో నీవు ఏ బండ నుండి చెక్కబడితివో జ్ఞాపకము చేసుకొనుమని చెప్పుచున్నాడు "ఆ బండ క్రీస్తే" (1 కొరి. 10:4). కనుక మనము క్రీస్తు నుండి చెక్కబడ్డాము. బాప్తిస్మము ద్వారా ఆయనలో అంటుకట్టబడ్డాము (యోహా. 15:1-4). కనుక మనము ఆయన స్థాపించిన సంఘములో స్థిరముగా ఉండాలి. జీవము గల దేవుని సంఘమును **విడువ**కూడదు (1 తిమో. 3:15).

**VIII. క్రీస్తును విడువకూడదు:** సామె. 4:6 ఈ వాక్యభాగము మనము గమనించినప్పుడు జ్ఞానమును **విడువ**కూడదు అని వ్రాయబడినది. జ్ఞానము అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు (1 కొరి. 1:31). దేవుని మూలము యేసుక్రీస్తు జ్ఞానముయై యున్నాడు. కనుక మన జీవితాంతము ఆయనను **విడువక** సేవించువారమై యుండాలి. అపొ॥ పౌలు నేను క్రీస్తు నిమిత్తము సమస్తమును నష్టముగా ఎంచుకొన్నాను అని చెప్పుచున్నాడు (ఫిలి. 3:7). అంటే క్రీస్తు కొరకు సమస్తము విడిచిపెట్టి క్రీస్తును **విడువ**కుండా ఆయన కొరకై జీవించాడు. అలాగు ప్రతి క్రైస్తవుడు **విడువ**కుండా జీవించాలి. విడిచినవాడు విశ్వాసభ్రష్టుడై దేవునిలో నుండి వేరుపడినవాడుగా ఉన్నాడు.

కావున మరణము వరకు **విడువ**కుండా క్రీస్తులోనే జీవించి క్రీస్తు కొరకై బ్రతుకుట ఎంతో మంచిది (ఫిలి. 1:21). కాబట్టి ప్రియమైనవారలారా మనము ఇక్కడ చెప్పబడిన వాటిని **విడువక** ఉన్నట్లు అయితే నీవు దేవునికి అనుకూలమైన జీవితము కలవాడు. అట్టి కృపాభాగ్యమును దేవుడు మనకు అనుగ్రహించు గాక.

అందరికి వందనములు

***

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-141

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

క్రైస్తవులమైన మనందరము కూడా అనుదినము ఏదో ఒక సమయములో ప్రార్థన చేసుకుంటాము. అయితే చాలామంది వారిని వారు హెచ్చించుకొని ప్రార్థన చేస్తూ వుంటారు, మేమే నీతిమంతులము మా ప్రార్థనే దేవుడు వింటాడు అనే అతిశయముతో కూడా ప్రార్థించేవారు అనేకులున్నారు. అయితే క్రొత్తనిబంధనలో ప్రభువారు చెప్పిన ఉపమానమును చూద్దాము.

> తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను. ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒ7కడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి-దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులలవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండుమారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలో తాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు- దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను (లూకా 18:9-14).

ప్రియులారా ఇచ్చట పరిసయ్యుడు మరియు సుంకరి యొక్క ఉపమానములో మనము తెలుసుకోవలసిన నీతి ఏమనగా మనము ఎన్ని ఉపవాసములు చేసినా, దేవునికి ఎంత చందా ఇచ్చినా, ఎంత గొప్పవారమైనా కూడా మనల్ని మనము దేవుని యెదుట తగ్గించుకొని వున్నప్పుడే మనల్ని దేవుడు హెచ్చిస్తాడు అంతమాత్రమే కాక ఇతరుల యొక్క భక్తిని గూర్చికాని వారు చేసేటువంటి ప్రార్థనను గాని మనం చులకనగా ఎంచకూడదు. ఎందుకనగా మనం మనష్యులను పై రూపమే చూసి వారిని అంచనా వేస్తాము కాని దేవుడు వారి హృదయాన్ని కూడా స్పష్టముగా చూడగలడు. కనుక మనకు మనమే నీతిమంతులమని పరిసయ్యునివలే

ఎప్పుడూ అనుకొనవద్దు. ఆయన దృష్టికి మనం నీతిమంతులవలే వుండాలి.

> నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు **మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారికొరకు ప్రార్థనచేయుడి.** ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ సహోదరులకు మాత్రము వందనము చేసిన యెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్త 5:44-48).

ప్రియులారా ఇక్కడ ప్రాముఖ్యముగా ఒక విషయమును మనం గమనించినప్పుడు ప్రభువువారు అంటున్నారు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించేవారి కొరకు ప్రార్థన చేయుడి అని. ఇది వినుటకు చదువుటకు బాగానే వుంది కానీ మన దగ్గరకు వచ్చినప్పుడు అది కార్యరూపకంగా చూపించాలన్నప్పుడు ఎవరికైనా చాలా కష్టముగా వుంటుంది.

నేను అతిశయముగా చెప్పుటలేదు గాని ఈ విషయములో నా భర్తయైన కె.జి. కుమార్‌గారిని జ్ఞాపకం చేసుకుంటాను. ఎందుకనగా ఆయనను దుర్భాషలు ఆడినవారిని కూడిన అవేవి మనస్సులో పెట్టుకోకుండా క్షమించి ఇంట్లో భోజనం పెట్టిన రోజులు ఎన్నో వున్నవి. అంతమాత్రమే కాక ఒకాయన ఆయనేదో ఫేమస్ అవ్వాలనే తాపత్రయంతో నోటికి వచ్చినట్లుగా మాట్లాడి యూట్యూబ్‌లో వీడియో చేసినప్పటికిని ఈయన మాత్రం అటువంటివాడిమీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు.

చాలామంది సువార్తికులు ఫోన్లు చేసి మరి అయ్యగారు ఎవడో ఒకడు అక్షరము ముక్క లేనోడు మీకులాంటి వ్యక్తిని గూర్చి అలాగున మాట్లాడుట చాలా బాధగా వుంది అని కూడా అన్నారు కానీ ఆయన ఏ మాత్రము కూడా వ్యతిరేకముగా స్పందించలేదు. బయటవారికే అలాగువుంటే ఇక నా పరిస్థితి ఊహించుకోండి నాకు ఒక వారం రోజులు నిద్రపట్టలేదు. నాకు చాలా కోపం కంటే కూడా రౌద్రం

అనే చెప్పాలి. అలాంటప్పుడు నా భర్త ఒకటే చెప్పారు ఇప్పటికి నాకు ఆ మాటలు జ్ఞప్తికి వున్నవి. పగ తీర్చుకొనుట మన పని కాదు అది దేవునికే అప్పగిద్దాం. మనుష్యులుగా మనమే అన్నీ చేస్తే ఇంకేమిటి నన్ను ఏం అంటే తిట్టుకోనీ అటువంటివారిని గూర్చి అసలు నేను పట్టించుకోను అని అన్నారు.

ప్రియులారా నిజముగా నాకు చాలా అంటే చాలా ఆశ్చర్యమేసింది. ఇది ఎంతటి దేవుని జ్ఞానము. ఈ స్థితికి మనం చేరాలంటే ఎంతో పరిశుద్ధత, ప్రార్థనా జీవితం, కల్మషంలేని పసిపిల్లల మనస్సు వుండాలి. నిజముగా మనల్ని ఎవరైనా ఒకటంటే మనం వారిని తిరిగి నాలుగంటాము కానీ క్రీస్తుజ్ఞానమందు ఎదిగినవారు మాత్రమే ఆయనలాంటి మనస్సు కలిగియుందురు. అలాంటి జ్ఞానము దేవుడు మనందరికి అనుగ్రహించునుగాక.

***

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## సంఘమే క్రీస్తు శరీరమై యున్నది
## Christ body is the Church

ఈ phrase అనగా పదబంధము, అనగా మనము మన పాఠమునకు ఇచ్చిన టైటిలు ఆత్మసంబంధమైన సారూప్యత తెలుపుచున్నది భౌతికమైతే కాదు. సంఘము (ప్రజలకు)నకు క్రీస్తుకు గల ఆత్మీయసంబంధమైన వర్ణన. దీని వివరణ ఏమనగా క్రీస్తుకు సంఘమునకు గల సంబంధము ఇంకను చూచినట్లయైన సంఘము ఏ విధముగా క్రీస్తునందు ఐక్యమై యున్నదో (భార్య భర్త నందు ఐక్యమైనట్లు) దీనిని విడదీయలేము మరియు సంఘ సభ్యులు ఏ విధముగా క్రీస్తు శరీరముపై ఆధారపడియున్నారో అనుబంధము తెలియజేయుచున్నది.

1) క్రీస్తు శరీరమని బైబిలులో సాధారణముగా వాడబడినది.

ఇది క్రొత్త నిబంధనలో metaphor అనగా <u>రూపకాలంకారము</u> అనునది ఊహాత్మకమైన. నీవు బాప్తిస్మమునందు క్రీస్తును ధరించుకొందువు ఎట్లనగా వివాహమునందు స్త్రీ పురుషుని ధరించునట్లు. నీతి సత్యములు కలసివున్నట్లు

అలాగుననే పాప మరణము కలసివున్నట్లు.

2) కేథలిక్కు విధానములో సంఘము క్రీస్తుయొక్క మాయా శరీరమని నమ్ముదురు.

3) సంఘము క్రీస్తు సంఘమని ఎందుకు పిలుచుచున్నామనగా క్రీస్తు సంఘమునకు శిరస్సుగాన క్రైస్తవులు క్రీస్తులో సంఘముయొక్క పనులు చేయడానికి పిలువబడితిమి. భార్య అవసరమును భర్త తీర్చునట్లు సంఘఅవసరతలను క్రీస్తు తీర్చును కదా!

4) కాలము సంపూర్ణతకు వచ్చువరకు సంఘము దేవుని మనస్సులో మర్మముగా దాచబడినది. అయితే దానిని పౌలుకు తెలిపిన మర్మము. ఎఫె. 2:11-22,33; ఎఫె 3:8.

5) సంఘమును గూర్చి చాలా లోతైన జ్ఞానము బోధింపబడినది. 1 కొరి. 12:12,13 మరియు 27.

6) ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది. ఎఫె. 1:23

7) మానవ శరీరము అనేక అవయవములున్నను ఒకే శరీరముగా ఎలాగు పిలుచు చున్నామో అలాగునే సంఘములో అనేకమంది యున్నను ఒకే శరీరముగా పిలుచుచున్నాము. 1 కొరి. 12:12

## Christ Body is the Church

1) దేవుడు తాను సృష్టించికొన్న ప్రజలయొక్క సమూహము క్రీస్తు సంఘము. యాకో. 1:18 తీతు 3:5

2) సంఘము దేవుని ఇల్లు. హెబ్రీ. 3:6 ఇంటిపైన అధికారిగా నున్నవాడు క్రీస్తు

3) సంఘమునకు శిరస్సు క్రీస్తు. ఎఫె. 1:23

4) ఆ సంఘము ఆయన శరీరము. ఎఫె. 1:23

5) సంఘముయొక్క సంపూర్ణత క్రీస్తు. ఎఫె. 1:23

6) సంఘమను శరీరమునకు శిరస్సు. కొల. 1:18-20

అనగా He is the Head. ఇంక ఎవ్వరు కాదు అనగా మానవమాత్రులు కారని భావము ఎవరి దేవత్వ సంఘమునందు నివసించుచున్నారో. కొల. 2:9

7) మనతో (క్రైస్తవులతో) క్రీస్తు సంబంధము

ఎ) మనలను విమోచించుటచే. ఎఫె. 5:25-29

బి) తన పవిత్రమైన రక్తమిచ్చుకొన్న ప్రజలము. అపొ.కా. 20:28

సి) మనలను పవిత్రపర్చుచున్నాడు. ఎఫె. 5:26-27

8) మనము ఆయన శరీరములోని సభ్యులము

ఎ) మన విశ్వాసమే మనలను చేర్చును. అపొ.కా. 2:41

బి) ప్రభువే మనలను చేర్చుచుండెను. అపొ.కా. 2:47

సి) ఆయన తన వాక్యముతో పోషించుచుండెను. ఎఫె. 4:15,16

డి) మన ఆరాధన అనగా కృతజ్ఞతలు చెప్పుట. అపొ.కా. 20:7

9) సంఘము ఒక సంస్థగా

ఎ) పెద్దల అధికారము క్రిందవున్నవారము. 1 తిమో. 3:1-7 (లోబడి వుండుట)

బి) ఈ సంఘం ద్వారా ప్రపంచమునకు సువార్త చాటుట. మత్త. 28:18-20 (బాధ్యత)

సి) విశ్వాసుల క్షేమాభివృద్ధి. ఎఫె. 4:11-15 (నిత్యాభివృద్ధి)

డి) అక్రమదారులను క్రమపర్చుట. 2 కొరి. 13:1-10 (క్రమశిక్షణ)

***

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు :** 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్వాగతం పలుకుతున్నాం

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

| |
|---|
| **ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ** |
| RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977 |

**Phone Pay or Google Pay No. 9441754711**

**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిష్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.